
బతుకమ్మతో మేయర్ సతీమణి అపర్ణ


ప్రకాశంగంజ్‌లో..


జ్యోతినగర్‌లోని గోకుల్ చౌరస్తాలో..


9వ డివిజన్ పోచమ్మవాడలో..


టవర్‌సర్కిల్‌లో..




సూర్యనగర్-5లో..






కొత్తపల్లిలో..


గోపాల్‌పూర్‌లో ..



పూల సింగిడి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం కరీంనగర్‌తో పాటు కరీంనగర్‌రూరల్, కొత్తపల్లి మండలాల్లో ఘనంగా జరిగాయి. తీరొక్కపూలతో ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మలతో లోగిళ్లన్నీ పూలవనాలయ్యాయి. ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ ఆడారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పలు చోట్ల నిలువెత్తు బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం బతుకమ్మను గంగమ్మ చెంతకు చేర్చి పోయి రావమ్మా బతుకమ్మ అంటూ సాగనంపారు.

- కరీంనగర్‌కల్చరల్/కరీంనగర్‌రూరల్/కొత్తపల్లి


దుర్శేడ్‌లో బతుకమ్మలతో చిన్నారులు






తిరుమలనగర్‌లోని శాతవాహన రెసిడెన్సీలో..


విద్యారణ్యపురి రోడ్ నం.2లో..


కట్టరాంపూర్‌లో..


చెర్లభూత్కూర్‌లో..

క్లుప్తంగా

బతుకమ్మ విగ్రహావిష్కరణ



కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ ఊరచెరువు వద్ద నిర్మించిన బతుకమ్మ విగ్రహాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ జక్కం నర్సయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూకట్ల తిరుపతి, ఎంపీటీసీ పుష్ప అంజిరెడ్డి, దుర్శేడ్ సింగివిండో డైరెక్టర్ కందుల రమేశ్, వార్డుసభ్యులు శివరామకృష్ణ, శ్రీనివాస్, వెంకటేశ్, అశోక్, గౌడ సంఘం అధ్యక్షుడు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ


సర్టిఫికెట్స్ అందుకున్న పిల్లలతో ప్రసాద్‌రావు, నిర్వాహకురాలు

కరీంనగర్: దసరా సెలవుల సందర్భంగా నగరంలోని మంకమ్మతోటలో గల ఆశ్రమంలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో 5–15 ఏళ్ల పిల్లలకు ఆదివారం బ్రైటర్ మైండ్స్ అల్ఫాపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. పరిశీలన శక్తి, గ్రహణశక్తి, అంతరంగంలో ఉన్న జ్ఞానాత్మక సామర్థ్యం, రచనాత్మకత, సృజనాత్మక శక్తి జోడించి మెదడుకు శిక్షణ ఇచ్చారు. మెదడును ఉత్తేజింపజేసే బ్రెయిన్ ఎక్సర్‌సైజ్, ప్రాణయామం, కనుగుడ్ల ఎక్సర్‌సైజ్, ఇంద్రియ సామర్థ్యాన్ని పెంచే ప్రక్రియలను నేర్పించారు. పారమిత విద్యాసంస్థల అధినేత ప్రసాద్‌రావు మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల, వారి భవిష్యత్‌కు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. నిర్వాహకురాలు రావిపాటి జీవితను అభినందిస్తూ పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు వేసవిలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని సెంటర్ కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు.


మహాశక్తి ఆలయంలో..


దుర్గాభవానీ ఆలయంలో..


కొత్తపల్లి శివాలయంలో..

దుర్గామాత నమోనమామి

కరీంనగర్‌కల్చరల్/విద్యానగర్/కొత్తపల్లి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వివిధ ప్రాంతాలు, ఆలయాల్లో నెలకొల్పిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అలంకారాలు, హవనాలు, అన్నదానాలు చేశారు. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో మహాగౌరీ అలంకారంలో దుర్గామాతకు పూజలు జరిపారు. రుద్ర సహిత చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ, ఆలయ నిర్వాహకుడు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. కొత్తపల్లి శివాలయం (శ్రీసీతారామాంజనేయ సహిత సాయిబాబా ఆలయం)లో శ్రీత్రిపుర భైరవి దేవి (సిద్ధిదాత్రిదేవి) రూపంలో.. నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో దుర్గా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


చండీ హోమంలో పాల్గొన్న బండి సంజయ్

బీజేపీ సంబురాలు



సెంట్రల్‌జోన్ ఆధ్వర్యంలో టవర్‌సర్కిల్‌లో సంబరాలు

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్‌ను ప్రకటించిన అనంతరం నగరంలో సంబరాలు వెల్లువెత్తాయి. నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. పశ్చిమ జోన్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల రోడ్డులోని స్పెన్సర్స్ ఎదుట సంబరాలు జరుపుకున్నారు. సెంట్రల్ జోన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ అనూప్‌కుమార్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్‌లో మిఠాయిలు పంచారు. కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, చాడ ఆనంద్, వొడ్నాల కోటేశ్వర్, కైలాస నవీన్, బండ రమణారెడ్డి, రాపర్తి ప్రసాద్, మామిడిపల్లి రమేశ్, జాడి బాల్‌రెడ్డి, కన్న కృష్ణ, జానపట్ల స్వామి, వరాల జ్యోతి పాల్గొన్నారు.

నగునూర్‌లో..

కరీంనగర్‌రూరల్: నగునూరులో బీజేపీ కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కరీంనగర్ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మునిగంటి కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల గోపాల్, నాయకులు శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, దేవేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి మహోత్సవానికి సిద్ధం

కరీంనగర్‌కల్చరల్: చెడుపై మంచి విజయానికి సూచికగా నిర్వహించుకునే పండుగ విజయదశమి. హిందూ సంప్రదాయంలో విశిష్ట రోజుగా చెప్పుకుంటాం. ఈరోజు చేపట్టిన ప్రతీ పనిలో విజయం లభిస్తుందని నమ్మకం. సోమవారం దసర పండుగను పురస్కరించుకొని నగరంలోని గిద్దెపెరుమాండ్ల ఆలయం, మహాశక్తి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో శమీ పూజల కోసం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.

గిద్దెపెరుమాండ్ల ఆలయంలో..

నగరంలోని గిద్దెపెరుమాండ్ల ఆలయంలో ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, బారికేడ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు వాహన పూజలు, శ్రీగణపతి పూజ, రాత్రి 8 గంటలకు రామ్‌లీలా కార్యక్రమం ఉంటుంది. ఆలయ ముందు భాగంలో చతుచక్రవాహన పూజలు, ఆలయ ఎడమవైపు ద్విచక్ర వాహన పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మహాశక్తి ఆలయంలో..

చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంలో ఉదయం 7 గంటలకు వాహన పూజలు, సాయంత్రం 6 గంటలకు మహిషాసురమర్ధిని పూజ జరునున్నాయి.


గిద్దె పెరుమాండ్ల ఆలయంలో ఏర్పాట్లు

మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో రాంలీల

మార్కెట్ ఫెడ్ మైదానంలో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాంలీలకు ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటి సౌకర్యం, ఫ్లెడ్‌లైట్లు కల్పించారు.

దుర్గాభవానీ ఆలయంలో..

విద్యానగర్(కరీంనగర్): నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో సోమవారం దసరా సందర్భంగా ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, మహాహారతి, చండీయాగం, మహాపూర్ణాహుతి, సాయంత్రం జమ్మిపూజ, రామ్‌లీల కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

కొత్తపల్లి: కొత్తపల్లి అల్ఫోర్స్ హైస్కూల్‌లో జరుగుతున్న ఎన్‌సీసీ కేడెట్ల శిక్షణా శిబిరంలో భాగంగా ఆదివారం శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేడెట్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ బాధ్యులు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ డేనియల్ లట్‌జమ్, సుబేదారి మేజర్ సాగర్‌సింగ్, కెప్టెన్ రేల్ల సంజీవ్, కంటి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పొట్లపెల్లి రాజరాజేశ్వర ఆలయం సందర్శన

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లోని వాసవీ వృద్ధాశ్రమంలో గల వృద్ధులు ఆదివారం వృద్ధాశ్రమ చైర్మన్ చిట్టుమల్ల కొండయ్య ఆధ్వర్యంలో పొట్లపల్లిలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించారు. వారికి అర్చకులు అభిషేకం, గోత్రనామాలతో అర్చనలు చేశారు. వృద్ధాశ్రమ చైర్మన్ చిట్టుమల్ల కొండయ్య, వృద్ధులను ఆలయ ఈవో పీచర్ల కిషన్‌రావు సన్మానించారు.


వృద్ధులను సన్మానిస్తున్న ఆలయ ఈవో